17వ
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,21 ఫిబ్రవరి 2024

జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సుమిత్ కుమార్ గాంధీ



భీమవరం, మేజర్‌న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరుగా సుమిత్ కుమార్ గాంధీ పదవీ బాధ్యతలు స్వీకరణ ...మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేటు ఛాంబరు నందు సుమిత్ కుమార్ గాంధీ జిల్లా కలెక్టరుగా పదవి బాధ్యతలను చేపట్టారు. జిల్లాల విభజన అనంతరం భీమవరం కేంద్రంగా పశ్చిమ గోదావరి జిల్లాను ఏర్పాటు చేయడంతో జిల్లాకు మొట్టమొదటి కలెక్టరుగా పి.ప్రశాంతి ప్రజలకు సేవ అందించగా, రెండవ కలెక్టరుగా సుమిత్ కుమార్ గాంధీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంలో జిల్లా అధికారులు, స్థానిక నాయకులు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టరుకు పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలిపారు.

నూజివీడు టీడీపీ ఇంచార్జిగా పార్థసారథి

నూజివీడు,మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఏలూరు పార్లమెంట్ పరిధిలోని నూజివీడు నియోజకవర్గ ఇన్చార్జ్‌గా మాజీ మంత్రి, పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్థసారథిని నియమిస్తూ టీడీపీ రాష్ట్రఅధ్యక్షులు కింజరాపు అచ్చెన్నా యుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఇన్చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు వైసిపి అధిష్టానానికి టచ్‌లోకి వెళ్లారు. చంద్రబాబు నాయుడు గొలుసు పార్థసారథికి నూజివీడు టికెట్ ఖరారు చేశారు.

ఏలూరు జిల్లాలో 437 మందికి రూ.3.52 కోట్ల సాయం

వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా విడుదల

ఏలూరు,మేజర్‌న్యూస్:ఏలూరుజిల్లాలో వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా కింద 477 మంది లబ్దిదారులకు రూ. 3..52 కోట్ల నిధులను లబ్దిదారుల ఖాతాలకు జమచేసినట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి మంగళ వారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి 5వవిడతవైఎస్సార్ కళ్యాణమస్తు,వైఎస్సార్ షాదీ తోఫా కింద అక్టోబర్, డిసెంబర్ – 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్దిదారులకు ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జమ చేశారు.

ఏలూరు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాదరావు, డిఆర్డీఏ పిడి ఆర్.విజయరాజు, సోషల్ వెల్ఫేర్ జె డి జయ ప్రకాష్, ఆర్డిఓ ఎన్ ఎస్ కె ఖాజావలి, మైనారిటీస్అధికారి ఎన్ఎస్ కృపావరం, జిల్లాబిసి సంక్షేమశాఖ అధికారి ఆర్.నాగ రాణి, పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 437మంది జంటలకురూ.3.52 కోట్లు లబ్దిచేకూరిందన్నారు.వీరిలో బిసి కులానికి చెందిన 198 మందికి రూ.1,కోటి13, లక్ష 50వేలు, ఎస్సీలకు చెందిన 207 మందికి రూ. 2.కోట్ల, 9లక్షల , 80వేలు ఎస్టీలకు చెందిన 7 గురికి రూ 80 లక్షలు, మైనారిటీలకుచెందిన20మందికిరూ. 2లక్షల, 20వేలువిభిన్న ప్రతిభావంతులకు చెందిన5గురికి రూ.75 వేలు ఆర్థిక సహాయం అందిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా ద్వారా నిరుపేదలైన ఆడపిల్లల వివాహానికి వారి తల్లిదండ్రులకు అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని నూతన వధూవరులు వారి జీవితాల్లో పరస్పరం మంచి భావాలతో సమాజంలో పేరుతెచ్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలోఉమ్మడిపశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక న్యాయం అందించే దిశగా ముఖ్యమంత్రి శ్రీ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తున్నారన్నారు. పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి వారి వివాహాన్ని గౌరవప్రదంగా జరిపించి తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు అండగా నిలుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీ లు, దివ్యాంగులు భవననిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడ పిల్లలకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు ద్వారా ముస్లిం మైనారిటీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్ఆర్ తోఫా ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పేద తల్లిదండ్రులకు ఎంతగానో ఉపయోగపడుతుం దని చైర్ పర్సన్ తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ డిసెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న 10,132 జంటలకు రూ.78.53 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మౌలిక సదుపాయాలు కల్పించి మెరుగైన విద్యా ప్రమాణాలను అందిస్తున్నదని తెలిపారు. నవరత్నాల పథకాల ద్వారాఅన్ని వర్గాల ప్రజలకు సదుపాయాలను కల్పించడం జరిగిందని చైర్ పర్సన్ తెలిపారు.కార్యక్రమంలో ఘంటా ప్రసాద్,పలువురు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

వివాహం చేసుకున్న 411 మందికి రూ.2.84 కోట్ల లబ్ధి

–శాసనమండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్

భీమవరం,మేజర్‌న్యూస్ : తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్సార్ కళ్యాణమస్తు,వైఎస్సార్ షాదీ తోఫా కింద అక్టోబర్, డిసెంబర్ – 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్దిదారు లకు ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.స్థానిక కలెక్టరేటులోని విసి హాల్ నుంచి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంకా రవీంద్ర నాథ్ , గ్రామ వార్డు సచివాలయాల అధికారి కేసిహెచ్ అప్పారావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభా రాణి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి.పుష్ప రాణి, బీసీ సంక్షేమ శాఖ అధికారి జి.గణపతిరావు, లబ్దిదారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు వంకా రవీందర్ నాథ్ మాట్లాడుతూ జిల్లాలో వైఎస్సార్ కళ్యాణమసు,వైఎస్సార్ షాదీ తోఫా కింద అక్టోబర్, డిసెంబర్ – 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 411 మంది లబ్దిదారులకు రూ 2.84 కోట్ల లబ్ధి కలగడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ చేతులు మీదుగా నమూనా చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

టిడిపికి ముద్దరబోయిన గుడ్ బై

- వైసీపీలో చేరేందుకు రంగం సిద్ధం!

చంద్రబాబు దారుణంగా మోసం చేశాడని ఆగ్రహం

ఏమి చెబుతాడో అదే చేయడని ధ్వజం

నూజివీడు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పదవికి రాజీనామా చేస్తున్నట్లు మాజీ శాసనసభ్యులు ముద్రబోయిన వెంకటేశ్వర రావు ప్రకటించారు. నమ్మక ద్రోహానికి తెలుగుదేశం పార్టీ బ్రాండ్ అంబాసిడర్ గా ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అభివర్ణించారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో తెలుగుదేశం పార్టీ అనుసరిస్తున్న విధానాలపై నిప్పులు చెరిగారు. మంగళవారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పిన మాటను చేయకుండా ఉండటం.... నమ్మిన వ్యక్తులను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో 10 సంవత్సరాల పాటు తెలుగు పార్టీ పురోగతికి కృషి చేశానని చెప్పారు. నియోజకవర్గానికి ఇన్చార్జి లేకుండా మూడేళ్లపాటు కొనసాగిన ఈ నియోజకవర్గానికి నన్ను ఇన్చార్జిగా నియమించారన్న విషయాన్ని గుర్తు చేశారు. నిత్యం అందరికీ అందుబాటులో ఉంటూ...పార్టీ కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా కృషి చేశానని చెప్పారు. కరోనా కష్టకాలంలో కూడా పార్టీ కార్యాలయాన్ని తెలిసి ఉంచి.. ప్రజలకు సేవ చేసిన ఘనత నాకే దక్కింది అన్నారు. ఇటీవల జరిగిన పలు సమావేశాల్లో కూడా పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నూజివీడు సీటు తనకే ఇస్తున్నట్లు ప్రకటించారని గుర్తు చేశారు.కనీసంనాకుచెప్పకుండా.. ఇప్పటి వరకు పార్టీలోచారని వ్యక్తికి టికెట్టు కన్ఫర్మ్ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.నేను ఎక్కడో విజయవాడలో ఉండగా 2014లో నన్ను పిలిచి నూజివీడు వెళ్ళమని చెప్పిన ఈ నాయకులు నేడు కుంటి సాకులతో టిక్కెట్టు నాకు ఇవ్వకుండా, తడిగుడ్డతో గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి పుట్టగతులు ఉండవని శాపనార్థాలు పెట్టారు. రెండు మూడు రోజుల్లో భవిష్యత్తు ప్రణాళిక ప్రకటిస్తానని స్పష్టం చేశారు.

గన్నవరంకు ముద్దరబోయిన..?

ఇదిలా ఉండగా ముద్దరబోయిన వెంకటేశ్వరరావుతో వైసీపీకి చెందిన పెద్దలు చర్చలు జరిపారు. వైవి సుబ్బారెడ్డి ముద్రబోయినను సీఎం జగన్మోహన్ రెడ్డితో కలిపారు. ఇరువురి మధ్య చర్చలు జరిగాయి. గతంలో గన్నవరం ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉన్న ముద్దరబోయినను గన్నవరంకు వెళ్లాల్సిందిగా పార్టీ అధిష్టాన వర్గం సూచించినట్లు తెలిసింది.

శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని దర్శించిన నిర్మలా సీతారామన్

పెనుగొండ,మేజర్ న్యూస్: శ్రీవాసవికన్యకా పరమేశ్వరి దేవాలయం లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతా రామన్ పెనుగొండ శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అలంకరించేందుకు కేజీన్నర బంగారంతో తయారు చేయించిన బంగారు కిరీటం అమ్మవారికి అలంకరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంగళవారం కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు.

తొలుత ఆలయం వద్ద కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిలకు జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ గాంధీ, ఆలయ కార్యవర్గం సాదరంగా స్వాగతం పలికారు.అనంతరంకేంద్రమంత్రి సీతారామన్ అమ్మవారి కిరీటానికి చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ గాంధీ,భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు,మాజీ మంత్రి పితానిసత్యనారాయణ,వివిధశాఖల అధికారు లు, ఆలయ పాలకవర్గ సభ్యులు, స్థానిక నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు, పాల్గొన్నారు.

చేతి వృత్తుదారుల ఆర్థిక భరోసా కోసమే పీఎం విశ్వకర్మ యోజన

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

సర్పాపురం రూరల్, మేజర్‌న్యూస్ : చేతి వృత్తిదారులకు ఆర్థిక భవిష్యత్తు కల్పించాలనే లక్ష్యంతో చేసిన ఆలోచనే పీఎం విశ్వకర్మ యోజన అని, రిజిస్ట్రేషన్లలో దేశంలో ఆంధ్రప్రదేశ్, రాష్ట్రంలో పశ్చిమగోదావరి జిల్లా మొదటి స్థానంలో ఉన్నాయని కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మండలంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దత్తత గ్రామమైన పెద్దమైన వారిలంక (పి.యం లంక) గ్రామాన్ని ఆమె మంగళవారం సందర్శించారు. వీరు పీఎం లంక గ్రామాన్ని సన్సద్ ఆదర్శ్ గ్రామ యోజన కార్యక్రమంలో భాగంగా దత్తత తీసుకోవడం జరిగింది.గత మూడేళ్లుగా గ్రామం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించి పలు కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేయడం జరిగింది. వాటిలో డిజిటల్ భవన్ నిర్మాణం చేసి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, త్రాగునీటి వసతి, రోడ్ల నిర్మాణం, సముద్రం గ్రామంలోనికి చొచ్చుకొని రాకుండా ప్రాజెక్ట్ ను తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పీఎం విశ్వకర్మ యోజన సమావేశంలో మాట్లాడుతూ నైపుణ్యంతో దేశం యొక్క నవ నిర్మాణ కల్పన జరుగుతుందన్నారు. చేతివృత్తుల వారి గురించి ఎవరు ఆలోచన చేయలేదని, వారికోసం మన ప్రధానమంత్రి గొప్ప ఆలోచన చేసి పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. చేతి వృత్తిదారులు వేరే పనికి వెళ్లలేరని, వారు పేదలకు మధ్యతరగతికి మధ్య ఉన్న తరగతిగా ఉన్నారన్నారు.వారి వారి వృత్తిలో నైపుణ్యాన్ని మరింతగా పెంచేందుకు శిక్షణ ఇచ్చి, శిక్షణాకాలంఏడు రోజుల్లో రోజుకు రూ.500 లు చొప్పున స్టైఫండ్ ఇవ్వడంతో పాటు, 15 వేల రూపాయలు విలువ కలిగిన నాణ్యమైన టూల్‌కిట్‌నుకూడాఅందజేయడం జరుగుచున్నద న్నారు.వీరు ఆర్థికంగా సొంతంగా ఎదిగేందుకు బ్యాంకు రుణ సదుపాయాన్నికూడా తక్కువ వడ్డీతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భారతదేశంలో 750 జిల్లాలు ఉన్నాయని అన్ని జిల్లాల్లో పశ్చిమగోదావరి జిల్లా పీఎం విశ్వకర్మ కింద ఎక్కువ రిజిస్ట్రేషన్ లను నమోదు చేసుకొని దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. మారుమూల ప్రాంతంలో డిజిటల్ భవన్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై చాలామంది సందేహాన్ని వ్యక్తం చేశారని, నేడు అది పరిపూర్ణంగా కొనసాగుతూ ఎంతోమందికి నైపుణ్య శిక్షణ అందించడంతోపాటు, పలు కంపెనీలలో ఉద్యోగాలను కూడా పొందడం జరిగిందన్నారు. నేడు పీఎం లంక శిక్షణా నైపుణ్య కేంద్రం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షణ ఇవ్వడంలో భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఈ గ్రామాన్ని నేను దత్తత తీసుకోలేదని గ్రామ ప్రజలే నన్ను దత్తత తీసుకున్నారని వారికి ఏదో ప్రయోజనంనావంతుగా చేకూర్చాల్సి ఉందన్నారు.మూడుపర్యాయాలుగా పీఎంలంకగ్రామాన్ని జరిగిందని గ్రామ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించడం జరుగుచున్నదన్నారు. ఆడపడుచులు, ఆడపిల్లలు నైపుణ్య శిక్షణ ద్వారా స్వయంగా ఎదిగేందుకుఈ శిక్షణా కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.సముద్రంనీరు గ్రామంలోనికి చొచ్చుకుని కాకుండా ప్రపంచంలోనే ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో ప్రాజెక్ట్ అమలు చేస్తున్నట్లు నిర్మల సీతారామన్ తెలిపారు.సముద్రంనీరుతరచూగ్రామాన్ని ముంచెత్తడంతో గ్రామ ప్రజల ఇబ్బందులు, ఆస్తి నష్టం తదితరులు జరుగుతున్నాయని, సముద్రం నీరు గ్రామంలోనికి చోచ్చుకు రాకుండా నూతన టెక్నాలజీతో ప్రాజెక్ట్ ను డిజైన్ చేయడం జరిగిందని,దీనికి కేంద్రం నుండి జనవరిలో పర్యావరణ అనుమతులు కూడా వచ్చాయని తెలిపారు. త్వరలో టెండర్లు పిలిచి సి.ఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా ఈ సంవత్సరంలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఇతరులు కోసం చేసే మంచి పనులకు భగవంతుడు పూర్తి ఆశీస్సులు ఉంటాయని,రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిఅన్నారు.మూడు ఏళ్లు క్రితం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆలోచనతో తీరప్రాంతం పెద్ద శిక్షణా భవన్ కడుతున్నారు అంటే అంత అవసరమా అనుకున్నామన్నారు. కాని ఈ రోజు తీరప్రాంతానికి డిజిటల్ భవనం యువతీ, యువకులకు ఒక మణిహారం అన్నారు. తక్కువ కాలంలో 1,500 యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణను ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయడం, ప్లేస్మెంట్ లెటర్స్ అందజేయడం సువర్ణ అవకాశం అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తీరప్రాంతం అంటే ఎంతో ప్రేమ, అభిమానాలు ఎక్కువ అని అందుకు ఉదాహరణే ఈ అధునాతన డిజిటల్ భవనం అన్నారు. చేతివృత్తులువారికి సమాజంలో ఎన్నో ఇంబ్బందులు ఉంటా యని, ఆ ఇబ్బందులను తొలగించడానికే ప్రధాన మంత్రి విశ్వకర్మ యెజన ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ప్రతి జిల్లాలో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పి యువతీ, యువకులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, పశ్చిమగోదావరి జిల్లా తీర ప్రాంతంలో డిజిటల్ కమ్యూనిటీ భవనం మొదటి స్థానంలో నిలుస్తుంద న్నారు. విశాఖపట్నంలో నౌకలు, పడవలు తదితర వాటిని తయారు చేయుటకు రిపేర్లు చేయుటకు యువతీ యువకులకు శిక్షణ కార్యక్రమం ఇస్తున్నామన్నారు. కరోనా కష్టకాలంలో రాష్ట్ర ప్రజలకు పరీక్షలు మందులను ఇచ్చి ఆదుకునుటలో, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో ప్రజలకు మంచి సేవలు అందించుటకు కేంద్ర సహకారం ముఖ్యంగా కేంద్ర ఆర్థికశాఖమంత్రి నిర్మలా సీతారామన్ ఎంతో సహకారం అందించారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ ముదునూరి ప్రసాద రాజు ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శంషేర్ సింగు రావత్, స్కిల్ డవలప్మెంటు కార్యదర్శి యస్.సురేష్ కుమార్, జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ గాంధీ, ఆర్థిక శాఖ కార్యదర్శి కెవియస్ సత్యనారాయణ, భీమవరం ఆర్డీవో కె. శ్రీనివాసులు రాజు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, జిల్లా నైపుణ్య శిక్షణ అధికారి కృష్ణారెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు, జెడ్పీటిసి సభ్యులు బొక్కా రాధాకృష్ణ, గ్రామ సర్పంచి కొల్లాటి కనకదుర్గ, బిజెపి నాయకులు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట గంగరాజు, నియోజక వర్గ కన్వీనరు పులపర్తి వెంకటేశ్వర రావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దాసరి బాబి, మండల ప్రధాన కార్యదర్శి బాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాలు వేరైనా తెలుగు బిడ్డలు అందరు ఒకటే

తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

పెదవేగి, మేజర్‌న్యూస్: రాష్ట్రాలు వేరైనా మూలం ఒక్కటే. మనమంతా తెలుగుజాతి బిడ్డలం. అంతా ఒక్కటిగా ఉండాలి. అప్పుడే మరింత అభివృద్ధి సాధ్యపడుతుందని తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం పెదవేగి మండలానికి వచ్చిన ఆయననుదెందులూరు,చింతలపూడి మాజీ ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, ఘంటామరళీ రామకృష్ణలు కలిగి, పుష్పగుచ్చాలు అందించి. అభినందించారు. ఈసందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రాష్ట్ర లు వేరు పడినంత మాత్రాన మన మూలాలు, అన్నాదమ్ముల బంధాలు తెగిపోవన్నారు. ఇరు రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే తెలుగుజాతి ఖ్యాతి పెరుగుతుందని ఆయన చెప్పారు.ఆంధ్రా,తెలంగాణ రాష్ట్రాల అభివృద్ధి లక్ష్యంగా తనవంతు కృషిని అందిస్తాననిఆయనఈసందర్భంగా చెప్పారు.

అన్ని వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే

ప్రభుత్వ విప్ ముదునూరి

నరసాపురం,మేజర్‌న్యూస్ : అన్ని వైద్య సేవలు ఏరియా ఆస్పత్రిలోనే అందుబాటులో ఉంటాయని, ప్రజల సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో డా.ఆర్‌సుప్రియ అధ్యక్షతన అభివృద్ధి సలహా సంఘం సమావేశం మంగళవారం జరిగింది.ఈసమావేశమునకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి యొక్క పనితీరు పురోగతిపై చర్చించారు.ఈ సందర్భంగా వైద్యులకు సిబ్బందికి ఆయన పలు సూచనలు జారీ చేశారు. 50 పడకలుగా ఉన్న ఏరియా ఆసుపత్రిని 100 పడకలు గా అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన అన్నారు.వైద్యులను పూర్తిస్థాయిలో భర్తీ చేసామన్నారు. దానికి అనుగుణంగా ప్రజలకు వైద్య సేవలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని ఆయన సూచించారు. ముందుగా ప్రతి వార్డును క్షుణ్ణంగా ఆయన పరిశీలించారు.వైద్య సేవలపై వైద్య లను రోగులను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య సిబ్బంది సమాచారంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన బ్లాక్ లో గైనాకాలజీ విభాగము నకు సంబంధించిన రెండు ఆపరేషన్ థియేటర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై అన్ని వైద్య సేవలు నరసాపురం ఏరియా ఆసుపత్రిలోనే చేయడం జరుగుతుందని బయట ఆసుపత్రికి వెళ్ళవలసిన అవసరం లేదని తెలిపారు. పూర్తిస్థాయిలో ఏరియా ఆసుపత్రి సేవలను అందించటం జరుగుతుందని అన్నారు. 50 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా ప్రారంభించుకున్నామని అన్నారు. 18 మంది వైద్యులను పూర్తిస్థాయిలో భర్తీ చేయడం జరిగిందని చెప్పారు. గైనాకాలజీ, ఆర్థోపెటిక్ విభాగాలకు సంబంధించిన ఆపరేషన్లు ఇక్కడ జరుగుతాయని అన్నారు. గుండె నొప్పికి ప్రాథమికంగా చేయవలసిన రూ 20 వేలు ఖరీదు అయినా త్రో%శీ%బోసిస్ ఇంజక్షను నరసాపురం ఏరియా ఆసుపత్రిలో అందుబాటు లోకి ఉంచామని ఉచితంగా చేయడం జరుగుతుందని అన్నారు. షుగరు, బీపీకి సంబంధించిన హెచ్ పి ఏ కొత్త టెక్నాలజీ టెస్టులు ఏర్పాటు చేయనున్నట్లు అన్నారు. ఈ ఆసుపత్రిలో త్వరలో డయాలసిస్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి డా.ఆర్ సుప్రియ, ఆస్పత్రి కమిటీ సభ్యులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, జడ్పిటిసి బొక్కా రాధాకృష్ణ, కౌన్సిలర్ జిల్లెల్ల దిలీప్,మైలా బత్తుల శ్రీను. వైద్యులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన వీఆర్వోలు

నర్సాపురం,మేజర్‌న్యూస్:పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌గా నియమితులైన సుమిత్ కుమార్‌గాంధీకలెక్టర్ హోదాలో నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంకు మంగళవారం వచ్చిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా వీఆర్వోలు కలిశారు. వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీ నారాయణ, డివిజన్‌అధ్యక్షుడు సత్తిబాబు,మండల అధ్యక్షుడు చిరంజీవి, వినోద్,రాజశేఖర్, నాగేంద్ర బాబు,మీసాల శ్రీనివాస్,కె చిన్న, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

- ప.గో జిల్లా ఖజానా అధికారి అడారి గణేష్

భీమవరం,మేజర్న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ లైఫ్ సర్టిఫికెట్లు (పెన్షనర్స్ వార్షిక వెరిఫికేషన్ సర్టిఫికెట్లు) సమర్పించడానికి 29వ తేదీ ఆఖరు అని పశ్చిమ గోదావరి జిల్లా ఖజానా ,లెక్కల శాఖ అధికారి అడారి గణేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్క పెన్షనర్ తమ దగ్గరలోని ఉప ఖజానా కార్యాలయములో గాని,ఆన్ లైన్ లోగాని,స్థానిక పోస్ట్ ఆఫీసులలో గాని దగ్గరలో ఉన్న నెట్ సెంటర్లలో గాని లైఫ్ సర్టిఫికెటు వేయవ చ్చునన్నారు. లైఫ్ సర్టిఫికెటు సబ్మిట్ చేయని పెన్షనర్లకు సంబందించి మార్చ్ 2024 పెన్షన్ ఆపివేయబడునని ఆయన పేర్కొన్నారు. లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించటానికి ఉప ఖజానా కార్యాలయాలకు వచ్చే పెన్షనర్లుకు ఇబ్బంది కలగకుండా స్థానిక ఖజానా కార్యాలయాలలో అన్ని మౌలిక సదుపాయాలు కలుగచేశామన్నారు.

అంతర్వేది యాత్రీకులకు పులిహోర పంపిణీ చేసిన రాజకీయ పార్టీలు

నరసాపురం, మేజర్ న్యూస్ : అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మహోత్సవ ములు సందర్భంగా కళ్యా ణానికి వెళ్లి తిరిగి వచ్చే భక్తులకు నరసాపురం పంటు రేవులో మంగళ వారం ఉదయం వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలుపులిహోర,మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు,ఆ పార్టీ యువ నాయకుడు కొవ్వలి యతి రాజా రామ్మోహన నాయుడు, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్, నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని తదితరులు మాట్లాడుతూ అంతర్వేది ఉత్సవానికి వివిధ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని, వారందరికీ ప్రతి ఏటా అల్పాహారం అందిస్తున్నట్లు తెలిపారు.ఆ పార్టీల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రోడ్డు భద్రత అందరి బాధ్యత

- జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్,
జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి

ఏలూరు,మేజర్న్యూస్ : మోటారు సైకిల్ పై మితిమీరిన వేగంతో నడుపుతూ విన్యాసాలు చేస్తూ అటువంటి వీడియోలను వైరల్ చేసే ఆకతాయిలపై సుమోటాగా కేసు నమోదు చేయాలని ఎస్పీకి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సూచించారు. 32వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు ముగింపు సందర్భంగా స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా రవాణాశాఖ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ మితిమీరిన వేగంతో వాహనాలు నడిపే యువకులను గుర్తించి వారిపై సుమోటోగా కేసులు నమోదు చేయాలన్నారు. ఇటీవల కాలంలో విద్యార్థులు రహదారులపై ఎదుటవారిని భయభ్రాంతులకు గురిచేస్తూ టూ వీలర్లపై మితిమీరిన వేగంతో ప్రయాణించి ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.

జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు,లారీ డ్రైవర్లు,ట్రక్ డ్రైవర్లు మద్యం సేవించి మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి వారి ప్రాణాలతో బాటు ఎదుటివారి ప్రాణాలుకూడా తీస్తున్నారని అన్నారు. ఉప రవాణా కమీషనరు ఎస్ శాంతకుమారి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా బైపాస్లలోను.

జాతీయ రహదారుల్లోనూ జరుగుతున్నా యన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ జాన్ మోషే, డిఎస్పీ ప్రభాకర్, జిల్లా ప్రజారవాణాశాఖ అధికారి వరప్రసాద్, ఆర్టిఓ కె. శ్రీహరి, మోటారు వెహికల ఇన్ స్పేక్టర్లు కెవిఎస్ ప్రసాద్, జి.ప్రసాదరావు, జి.నాగమురళి,రహదారి భద్రత వైద్యురాలు జి.మౌనిక, పంచాయితీరాజ్ ఎస్ఇ, జిల్లా స్థాయి ఆర్టిఓ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా రోడ్డు సేఫ్టీ కో ఆర్డినెటర్లు గా శిక్షణ పొందిన వారికి ఆర్టిఓ అధికారులు కలెక్టర్ .ఎస్ పి చేతుల మీదగా సర్టిఫికెట్స్ అందజేశారు.

అగ్ని ప్రమాద బాధితులకు గుడాల గోపి 20 వేలుసహాయం

పాలకొల్లు, మేజర్ న్యూస్: మండలంలో చింతపర్రు గ్రామంలో పశువుల పాక దగ్ధమయ్యింది ,ఒక గేదె మృతి చెందగా మూడు గేదెల తీవ్ర గాయాల పాలయ్యాయి, విషయం తెలుసుకున్న గుడాల శ్రీహరి గోపాలరావు సంఘటన స్థలానికి వెళ్లి నష్టపోయిన బాధిత కుటుంబీకులను పరామర్శించి పశువుల డాక్టర్ తో మాట్లాడారు, మూగజీవులు ఇలా అగ్ని ప్రమాదానికి గురి కావడం చాలా బాధకారంగా ఉందని తీవ్ర దిగ్భ్రాంతి గురై ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా ఆదుకుంటామని ధైర్యం చెప్పి గుడాల శ్రీహరి గోపాలరావు 20 వేల రూపాయలు సొంత డబ్బును ఆర్థిక సాయం చేశారు,ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ డీటీడీసీ బాబు పాలకొల్లు మండలం కన్వీనర్ విపర్తి ప్రభాకర్ ,ఛాంబర్ అధ్యక్షులు గుమ్మాపు పెద్దిరాజు ,పెనుమత్స వెంకట కృష్ణంరాజు ,చల సాంబయ్య , ఆకుమర్తి మొహేషన్ అంగర రమేష్ , తవిటక ఇస్రేల్ , మొదటి నాయకులు పాల్గొన్నారు..

ఎంపీగా బిజెపి అభ్యర్థి గారపాటి గెలిస్తే అభివృద్ధి ఖాయం

ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్

చాట్రాయి, మేజర్ న్యూస్: ప్రధాని మోడీ పాలనలో తీసుకున్న పలు విప్లవాత్మక నిర్ణయాలతో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో దూసుకువెళ్తోందని, ఏలూరు ప్రాంత అభివృద్ధికి గారపాటి చౌదరినీ ఏలూరు పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకుంటే డబుల్ ఇంజన్ అభివృద్ధి సాధ్యమవుతుందని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం మంగళవారం చాట్రాయి మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి తరుపున ప్రచారం నిర్వహించి సందడి చేసింది. చాట్రాయి మండలంలోని చనుబండ, చిన్నంపేట, చాట్రాయి, మర్లపాలెం గ్రామాలలో పర్యటించి ప్రధాని మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి, 16 సంవత్సరాలగా తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి చౌదరి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. జబర్దస్త్ కళాకారులు అదిరే అభి,నవీన్, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ లు కామెడీ షోతో అలరించారు. సినీ గాయని గాయకులు వినూత్న, అరుణ్ కౌండిన్య లు పాడిన పాటలు స్థానికులల్లో ఉత్సాహం నింపాయి. మోడీ అన్ని రంగాల్లో ప్రపంచ దేశాలకు దీటుగా భారతదేశాన్ని అభివృద్ధి చేస్తున్నారని ఆయనకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, కేంద్రంలోనూ ఏలూరులోనూ బిజెపి అధికారంలో ఉంటే అభివృద్ధి వేగవంతమవ ుతుందని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజేశ్వరరావు, బి శ్రీకర్, ఏఎన్ఎం శర్మ, చెన్నారావు, బి గోపి తదితరుల పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ద్వారంపూడి వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీసీ నేతలు

కలిదిండి,మేజర్న్యూస్ : కాకినాడ సిటీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియ జాతి గురించి అవమానకరంగా మాట్లాడడాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు ఖండించారు. కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ప్లకార్డులు పట్టుకుని ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కాకినాడ సిటీలో 45 వేల పైబడి అగ్నికుల క్షత్రియ ఓటర్లతో మద్దతుతో గెలిచి అదే సామాజిక వర్గాన్ని కించపరిచేలా మాట్లాడడం దారుణమని అన్నారు. అలాగే గతంలో కూడా ప్రతిపక్ష నాయకుల మీద భౌతిక దాడులు చేయించి అక్రమ కేసులు పెట్టించిన ఘనత చంద్రశేఖర్ రెడ్డి అని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అగ్నికుల క్షత్రియ సంఘం తరపున ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాం ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిని క్షమాపణ చెప్పించాలని లేనిపక్షంలో పార్టీ నుంచి బహిష్కరించాలని, లేనిపక్షంలో ఈ రాష్ట్రంలో 45 నియోజకవర్గాల్లో బలంగా ఉన్న అగ్నికుల క్షత్రియులు అంతా ఏకతాటిపై వచ్చి వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కుల సంఘం నాయకులు కోపనాతి విష్ణు, మోకా వెంకటరమణ, కోపనాతి లక్ష్మీనారాయణ, పొన్నాల తాతారావు, తిరుమల శెట్టి సత్యనారాయణ, వాతాడి రాంబాబు, బొమ్మిడి పోతిరాజు, బొమ్మిడి కాసులు, అంద్రాజు నాగూరు, తిరుమల శెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఓటు నమోదు, ఓటు వినియోగంపై అవగాహన

దివ్యాంగులకు ఓటు నమోదుపై ప్రత్యేకమైన యాప్

ఏలూరు, మేజర్న్యూస్: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని ఓటును నమోదు చేసుకోవడంతోపాటు ఓటువేయడం అర్హులైన ప్రతి ఓటరు బాధ్యత అని కేంద్ర ఎన్నికల సంఘం దివ్యాంగులకు ప్రత్యేకమైన యాప్ ను రూపొందించిందని ఏలూరు ఆర్డిఓ ఎన్ ఎస్ కె ఖాజావలి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో స్వీప్ కార్యక్రమం ద్వారా దివ్యాంగుల ఓటరు నమోదు ఓటుహక్కు వినియోగించుకోవడం పై అవగాహన కార్యక్రమం జిల్లా ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారిణి రాకడ మణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎన్ ఎస్ కె. ఖాజావలి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అర్హతవున్న ప్రతిఒక్కరూ ఓటును వినియోగించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు కేంద్ర ఎన్నికల సంఘం తీసుకుందని అన్నారు. దీనిద్వారా దివ్యాంగులు సులభతరంగా ఓటునమోదు, ఓటు పోలింగ్ రోజున ప్రత్యేకమైన ఏర్పాట్ల సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఇంకా ఓటు నమోదు చేసుకోకుండా ఉన్నవారు ఉంటే ఫారం-6ను అలాగే తప్పులను సరిచేసుకోవడానికి పారం-8 ను ఉపయోగించుకునేలాగా ఆన్ లైన్ ద్వారా ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో దివ్యాంగులైన వారికి ఈవిఎంల ద్వారా బ్రెయిలీలిపి ఏర్పాటు చేసి ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందిన్నారు. ఈ అవగాహన సదస్సులు దివ్యాంగులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్షాఅభియాన్ పివో బి. సోమశేఖర్ మాట్లాడుతూ ఈవిఎంల ద్వారా ఓటువేసే విధానంపై వివిప్యాట్ , కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఈవిఎంలపై ఓటు ఎలాగువేయాలో దివ్యాంగులకు తర్ఫీదు ఇచ్చారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసరు మరియు డిపివో తూతిక శ్రీనివాస విశ్వనాధ్ దివ్యాంగులతోటి ఓటుహక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల పరిరక్షణ బోర్డు మెంబరు గిరి, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు

నర్సాపురం, మేజర్ న్యూస్ :సమాజంలో ఎటువంటి వివక్ష లేకుండా న్యాయం అందరికీ సమానంగా అందాలనీ, భయాలకు, రాగద్వేషాలకు అతీతంగా సామాజిక న్యాయం జరగాలని, ఎవరికైనా ఉచితంగా న్యాయ సహాయం అవసరమైతే మండల న్యాయ సేవా సంస్థను, ఉచిత న్యాయవాదులను సంప్రదించాలని" బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంస్థ సభ్యులు చల్లా దానయ్య నాయుడు అన్నారు.మంగళవారం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని సరిపల్లె గ్రామ సచివాల యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు దానయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉచిత న్యాయవాదులు కె సి హెచ్ పద్మజ, నక్కా ఆనందబాబు, సచివాలయం కన్వీనర్లు కె శోభనరావు, వి ఏసురత్నం, వీఆర్వోరమేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు నెలల్లో జగన్ ప్రభుత్వం కనుమరుగు

చంద్రబాబు,పవన్ కలయికతో వైసీపీలో బెంబేలు
మాజీ మంత్రి పితాని సత్యనారాయణ

పెనుగొండ, మేజర్ న్యూస్:రెండు నెలల్లో జగన్ ప్రభుత్వం రాష్ట్రం నుండి కనుమరుగవుతుందని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ ఆరోపించారు. మంగళవారం సాయంత్రం పెనుగొండ మండలం నడికుడిలో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహించారు. తనదైన శైలిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ జనసేన తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాసయులను అభ్యర్థించారు. రాష్ట్రంలో గత ప్రభుత్వాలు అభివృద్ధి చేయలేదంటూ సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి రాష్ట్ర మంత్రులు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చంద్రన్న బాటల ద్వారా గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టామని ఎస్సీ ఎస్టీ సప్లై నిధులతో అభివృద్ధి పరిచమని గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వం ఎక్కడ అభివృద్ధి చేసిందని సూటిగా ప్రశ్నించారు నాలుగున్నర ఏళ్లలో రోడ్ల గుంతలు పూడిక చెయ్యలేని అసమర్థత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ పేరిట దళితులకు అంతే విదేశీ విద్యను దూరం చేసి గనుడు జగనన్నారు గత ప్రభుత్వాల అభివృద్ధి లేక పోయాయని మోసపూరితమైన ప్రభుత్వం జగన్ రెడ్డి ప్రభుత్వ మనీ, సాక్షి పత్రిక అబద్ధపు పత్రికని టెన్ టీవీ ఎన్టీవీ టీవీ9 సంస్థలలో వాటాలు కొని రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని ప్రయత్నిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతారని అన్నారు దళితులకు 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి దళిత ద్రోహిగా జగన్మోహన్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోయారని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ విమర్శించారు ప్రజాస్వామ్య పరిరక్షణలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలయికను గుర్తుకు వస్తే వైఖాపాలు వణుకు పుడుతుందని అన్నారు బ్లాక్ మెయిల్ ప్రభుత్వం మోసపూరిత ప్రభుత్వం జగన్ రెడ్డి ప్రభుత్వం అని విమర్శలు చేశారు.ఆచంట నియోజకవర్గ పరిశీలికులు రుద్రరాజు వెంకటరామరాజు టిడిపి మండల అధ్యక్షుడు వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్ సెక్రెటరీ గుత్తుల లోకేష్ కుమార్ జనసేన మండల అధ్యక్షులు కొండవీటి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి రామోజు శివప్రసాద్ జనసేన జిల్లా ఉపాధ్యక్షులు వెంగళదాసు దానయ్య జిల్లా జాయింట్ సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్ ఎంపీటీసీ మామిడిశెట్టి కట్లమ్మ గ్రామ పార్టీ అధ్యక్షులు కాంద్రేకుల సత్యనారాయణ సెక్రెటరీ సురేష్ బాబు మన్నెతిరుమల క్లస్టర్ ఇంచార్జ్ మన్నె రమేష్ యూనిట్ ఇంచార్జ్ నెక్కంటి నాగేశ్వరరావు జనసేన పార్టీ అధ్యక్షులు శీలం బాబి సర్పంచులు చింతపల్లి గనిరాజు చిట్టూరి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

28వ తేదీలోగా బీఈడీ ప్రత్యేక విద్య కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానం

ఏలూరు,మేజర్న్యూస్ : దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషన్ టెక్నికల్ అండ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బీఈడీ ప్రత్యేక విద్య కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి ఇది రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ రెండేళ్ల బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ ప్రత్యేక విద్యాకోర్సులు 2023-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ జారీ చేసిందని దొండపాటు పరివర్తన్ బదిరుల పాఠశాల ప్రిన్సిపల్ డి.శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో ఓసీలకు 50 శాతం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ వారికి 45 శాతం మార్కులు ఉత్తీర్ణత పొందిన యువతీ యువకులు అర్హులు అన్నారు. ఈ కోర్సు పూర్తి అయిన వారికి ప్రభుత్వం నిర్వహించే డీఎస్సీ, సర్వశిక్ష అభియాన్ (రాజీవ్ విద్యామిషన్)లో ఐఈఆర్టీ రీసోర్స్ ఉపాధ్యాయులుగా,స్వచ్ఛంద సంస్థల్లో ఉపాధి పొందవచ్చన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 28వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 99486 00642 నంబర్లో సంప్రదించవలసిందిగా కోరారు.

ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించిన ఎమ్మెల్యే డిఎన్ఆర్

కైకలూరు,మేజర్న్యూస్ : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముందుగానే ప్రజా ఆశీర్వాద యాత్ర తో ప్రజల్లోకి వెళుతున్న శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, రోజు కైకలూరు టౌన్ పరిధిలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం భాగంగా 2వ.రోజుగాప్రజా ఆశీర్వాదయాత్రలిలో పాల్గొని కైకలూరు 1, 2, 3వ వార్డులో మరియు దానగూడెం, వైయస్ఆర్ నగర్ లో పర్యటించి గత ప్రభుత్వాలు చెయ్యలేని అభివృద్ధిని పెద్ద ఎత్తున ఈ కైకలూరు టౌన్ లో చేసి చూపించామని తెలిపారు..అబద్ధపు మాటలతో ప్రచారాలతో మిమ్మల్ని మరిపించటానికి పిట్టల దొర వేషంలో జెండాలు అన్ని జతకలిపి వస్తారని అంటువంటి వారిని నమ్మవద్దు అని, ఇచ్చిన మాట ఇచ్చినట్లుగా నెరవేరుస్తున్న జగన్ ని మీరందరు ఆశీర్వదించాలని తెలిపారు. అడుగు అడుగు న ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు స్వాగతం పలికి హరతులు పట్టి ఎమ్మెల్యే వెంట పాల్గొని ప్రచారం ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమం ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, భట్రాజు శివాజీ , సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, మంగినేని రామకృష్ణ, కైకలూరు టౌన్ వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మండల శాఖ అధ్యక్షుడిగా ప్రవీణ్ పటేల్

భీమడోలు, మేజర్ న్యూస్ : బిజెపి భీమడోలు మండల శాఖ అధ్యక్షులు వరుసగా రెండవసారి ప్రవీణ్ కుమార్పటేల్ ఎంపిక య్యాలని ఆ పార్టీ ఉంగుటూరు నియోజకవర్గం సహా సమన్వయకర్త వెజ్జు ధర్మారావు తెలిపారు. భీమడోలులో బిజెపి మండల శాఖ సమావేశం మంగళవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మారావు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి నూతన కార్యవర్గ ఎంపికను నిర్వహించారు .దీనిలో భాగంగా అధ్యక్షులుగా ప్రవీణ్ కుమార్ పటేల్, ఉపాధ్యక్షులుగా ఎస్ .భాస్కర రావు ,జి .సత్తిబాబు జి. సుబ్బారావు ,ఎన్ .గోపాలం ,బి పార్థసారథి ,చీమల చిన్నారావు తో పాటు ప్రధాన కార్యదర్శులు గా వి .కపిరాజు, పి జి ఎస్. రెడ్డి తో పాటు కార్యదర్శులుగా ఐదుగురు, ఇతర కార్యవర్గ సభ్యులు ఎంపికైనట్లు ధర్మారావు తెలిపారు.

సీఎం జగన్ మానస పుత్రిక వాలంటీర్ల వ్యవస్థ

శాసనసభ్యులు వాసు బాబు

భీమడోలు , మేజర్ న్యూస్. : గ్రామ వాలంటీర్ల వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మానస పుత్రికగా ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు అభివర్ణించారు. భీమడోలు మండల స్థాయిలో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని భీమడోలులో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉంగుటూరు శాసనసభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా నగదు పురస్కారానికి ఎంపికైన 336 సేవా మిత్రలకు, ఐదుగురు సేవారత్న, ఒక సేవ వజ్రలకు మంజూరైన రూ.52.30 లక్షలను శాసనసభ్యులు లాంఛనంగా పంపిణీ చేశారు . ప్రశంసా పత్రాలు, ఇతరాలతో వారిని సత్కరించారు. మెమెంటోలను అందజేశారు. అనంతరం శాసనసభ్యులు తన ప్రసంగానికి కొనసాగిస్తూ, వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు ,ఇతర పథకాలను లబ్ధిదారులకు నేరుగా చెల్లించేందుకు వాలంటీర్ల వ్యవస్థ అందజేస్తున్న సహాయ సహకారాలు అభినందనీయమన్నారు. దీనిలో ఏ విధమైన దళారీ వ్యవస్థ లేదన్నారు. ఇక మేలైన పనితీరు కనపరిచిన వాలంటీర్లకు గత నాలుగు సంవత్సరాల కాలంగా సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డుల ఎంపికలో సైతం ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని తెలిపారు. దీనికి వాలంటీర్ల పనితీరు, ప్రభుత్వ ఆదేశాల అమలు, వివిధ పథకాల లబ్ధిదారులను చైతన్య పరచటం వంటి అంశాలను ప్రాతిపదిక తీసుకున్నట్లు తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వృద్ధాప్య పెన్షన్ కనీస వయసు పరిమితిని తగ్గించి గతంతో పోల్చుకుంటే పెంచిన మొత్తాలను అందజేస్తుందన్నారు. రానున్న కాలంలో మరింత ఎక్కువ మొత్తాలను ప్రణాళిక బద్ధంగా అందజేసేందుకు చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. సేవా వజ్ర అవార్డ్ కు ఎంపికైన వాలంటీర్ వి .దేవి శివ పార్వతి తమ అనుభవాలను వివరించారు. తన పరిధిలో ఒక కుటుంబానికి వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధి నాలుగు లక్షల 60 వేల రూపాయల వరకు అందజేయటం తనకు సంతృప్తి కలిగించిందని వివరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తుమ్మగుంట భవాని రంగ, మండల పరిషత్ అధ్యక్షులు కనమాల రామయ్య, ఎ.ఎం.సి. చైర్ పర్సన్ నీలిమ జూనియర్, భీమడోలు సర్పంచ్ల ఛాంబర్ అధ్యక్షురాలు సునీత మాన్సింగ్ , భీమడోలు ఎంపీడీవో సుమలత, భీమడోలు సొసైటీ అధ్యక్షులు సత్య శ్రీనివాస్ , వైసిపి ప్రముఖులు పసుపులేటి సత్యనారాయణ, రామకుర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఓటమి భయంతో పత్రికలపై జగన్ మూకలు దాడి

టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు

కలిదిండి, మేజర్న్యూస్: ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో అంద్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూజగన్ చేస్తున్న అక్రమాలను, దుర్మార్గాలను ఆంధ్రజ్యోతి ఎప్పటికప్పుడు ప్రజల్లోకి వాస్తవాలతో సహా తీసుకుని వెళుతుందని, జగన్ నిజ స్వరూపాన్ని గ్రహించిన ప్రజలు చీత్కరిస్తారన్న.. వాస్తవాన్ని తెలుసుకొని తన అల్లరి మూకలతో ఆంధ్రజ్యోతి, కొన్ని పత్రికల సిబ్బందిపై దాడులకు ఎగబడుతున్నారని ఆరోపించారు... ఇందుకు అనంతపురంలో జగన్ సభలోని వాస్తవ ఫోటోలను తీస్తున్న వెనుకబడిన తరగతుల కుట

జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోండి

భీమడోలు,మేజర్న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ సేవలను వినియోగించుకోవాలని భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్వర్ణలత కోరారు. గుండుగొలను గ్రామపంచాయతీ పరిధిలోని భోగాపురం ఆవాస ప్రాంతంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రారంభించారు. శిబిరంలో ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ వై సృజన, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ డి . సుహాంత్, జనరల్ వైద్య సేవలను డాక్టర్ కె. శ్రీ లక్ష్మి, డాక్టర్ ఆర్ జాహ్నవి సేవలను అందజేశారు. శిబిరంలో 493 మందికి వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు. వీరిలో నలుగురికి ఉన్నత స్థాయి వైద్యం కోసం సిఫార్సు చేసినట్లు చెప్పారు.

శ్రీరాట్నాలమ్మ వారిని దర్శించుకున్న తెలంగాణ మంత్రి తుమ్మల

పెదవేగి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పెదవేగి మండలం రాట్నాలకుంటలోని శ్రీరాట్నాలమ్మ వారిని మంగళవారం దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న మంత్రి తుమ్మలకు ఏపీ ఆయిల్డ్ రైతుకమిటీ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు, ఆలయకమిటీ మాజీ చైర్మన్ చల్లగొళ్ళ వెంకటేశ్వర రావులు స్వాగతం! పలికారు. అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం అనంతరం అమ్మవారి చిత్రపటం, వస్త్రంతో అందించి ఆశీర్వదించారు. శ్రీరాట్నాలమ్మవారిని అమ్మవారిని దర్శించు కోవడం గొప్ప అనుభూతినిచ్చిందని, ఎంతో మహిమగల దేవత శ్రీరాట్నాలమ్మవారు అని ఆయన పేర్కొన్నారు.

సీఎం సభలో పాత్రికేయునిపై దాడికి నిరసనగా ధర్నా

దాడుల నిరోధానికి ఒక ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్

తాడేపల్లిగూడెం , మేజర్ న్యూస్ పాత్రికేయులపై దాడుల నిరోధానికి ఒక ప్రత్యేక చట్టం చేయాలని ఐజేయూ జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పాత్రికేయులపై వరుసగా జరుగుతున్న దాడులను నిరశిస్తూ ఎ.పి.యు.డబ్ల్యు.జే. జిల్లాశాఖ, తాడేపల్లిగూడెం జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ , ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద మంగళవారం పాత్రికేయులు ధర్నా చేశారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ధర్నా నుద్దేశించి డి.సోమసుందర్ మాట్లాడుతూ పాత్రికేయులను ప్రత్యర్థి రాజకీయపార్టీల కార్యకర్తల మాదిరిగా చూసే ధోరణి నేతలలో పెరగడం విచారకరమని అన్నారు. పాత్రికేయులు తమ వృత్తి ధర్మాన్ని నెరవేర్చడానికి వస్తున్నారే తప్ప వారికి యాజమాన్యాల రాజకీయ వైఖరులతో, సంపాదకీయ విధానాలతో సంబంధం లేదని, వారిపై దాడులు చేయడం తగదని, ఇలాంటి అవాంఛిత ధోరణులను పౌర సమాజం ఖండించాలని డి. సోమసుందర్ విజ్ఞప్తి చేశారు. పాత్రికేయులపై దాడుల నివారణకు ఛత్తీస్ ఘడ్ , మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు చేశాయని, అటువంటి చట్టాన్ని మన రాష్ట్రంలో కూడా తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎ.పి.యు.డబ్ల్యు.జే. జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్ మాట్లాడుతూ రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్ పై జరిగిన అమానుష దాడి, అమరావతి లో ఈనాడు విలేఖరిపై జరిగిన దాడి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో గత రెండు వారాల్లో పలు ప్రాంతాల్లో జరిగిన దాడులు చూస్తే రాష్ట్రంలో పాత్రికేయులకు భద్రత కరువయ్యిందని అర్థం అవుతోందని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తమ్మిశెట్టి రంగ సురేష్మాట్లాడుతూ పాత్రికేయులపై దాడులు పెరగడానికి బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న రాజకీయ నేతలు మీడియాకు వ్యతిరేకంగా చేస్తున్న వ్యాఖ్యలే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి. ఏరియా కార్యదర్శి ఓసూరి వీర్రాజు , సీపీఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు ధర్నాలో పాల్గొని పాత్రికేయుల ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. పాత్రికేయులపై దాడులను అరికట్టాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పాత్రికేయులు ఆర్డీవో కే.చెన్నయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.వి. లక్ష్మయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్. రవికుమార్ రాజు, కోశాధికారి శీలి రాజు, సహాయ కార్యదర్శి కే.గోపీచంద్, సీనియర్ పాత్రికేయులు షేక్ ఖాదర్ మొహియుద్దీన్, ఏ.వి.రామరాజు, పాలడుగు సతీష్, బూర్గుల భాను శ్రీనివాస్ , చిక్కాల రామకృష్ణ , మైలవరపు రవికిరణ్ , వానపల్లి పుండరీ కాక్షుడు, అడపా సూర్య ప్రకాష్, కే.వెంకటరత్నం , శీలి నరేష్, మేకా ఆదినారాయణ, చిట్రోజు కృష్ణ, గంటా శ్రీనివాస్,నాగేశ్వరరావు, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

"పెదవేగి సీఐకు వినతిపత్రం అందించిన జర్నలిస్టులు

పెదవేగి, మేజర్న్యూస్: అనంతపురం జిల్లా రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడిచేసిన నిం దితులను తక్షణం అరెస్టుచేసి, కఠినంగా శిక్షించాలని కోరుతూ దెందులూరు నియోజకవర్గం ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు పెదవేగి సీఐ కొండవీటి శ్రీనివాస కుమార్ కు వినతిపత్రం అందించారు. ఇలాంటి సంఘటనలు సమాజంలో పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే మీడియావై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని, దీంతో స్వేచ్ఛగా వార్తలు అందించే అవకాశం ఉండడంలేదని ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు పేర్కొన్నారు. రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులతో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడి అత్యంత దారుణమన్నారు. దీనిపై స్పందించిన సీఐ శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ మీడియారంగం అనేది ఎంతో గౌరవప్రదమనైన వృం త్తి అన్నారు. అలాంటి వృత్తిలో పనిచేస్తున్నవారికి రక్షణ కల్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

కడియద్దలో శ్రీ వాసవి విద్యార్థులచే జాతీయ సేవా పథకం

తాడేపల్లిగూడెం, మేజర్న్యూస్ : తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించే జాతీయ సేవా పథకం శిబిరాన్ని కడియద్ద గ్రామంలో మంగళవారం ఉదయం కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కడియద్ద గ్రామ పంచాయితీ కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సేవా పథక శిబిరాన్ని నిర్వహించి మొదటి రోజున స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత గురించి వివరించి చైతన్య పరచడం అభినందనీయమన్నారు. సేవా పథక శిబిరం కోసం మా గ్రామాన్ని ఎంచుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. శ్రీ వాసవి కళాశాల విద్యార్థులు గ్రామం సచివాలయం పరిసరాలలో చెత్తచెదారాలను ఏరి వేసి శుభ్రపరిచి గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత గురించి వివరించి పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉండాలని తెలియ జేశారు. గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలు వివరించారు. హాండీ క్రాఫ్ట్స్ తయారు చేసే విధానం గురించి తెలియ జేశారు. కార్యక్రమంలో శ్రీ వాసవి ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులతో పాటు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్ రాజశేఖర్, ఆర్ ఎల్ లోకేష్ బాబు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూర్తి, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్, గ్రామ వి ఆర్ ఓ ఆదంరాజు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ సుధాకర్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మలా సీతారామన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బండారు, కొవ్వలి

నరసాపురం, మేజర్ న్యూస్ :నరసాపురం నియోజకవర్గం విచ్చేసిన కేంద్ర ఆర్థిక మంత్రినిర్మలా సీతారామన్ ను మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నగరంలో సుందరీకరణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు నగరంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం తంగెళ్ల మూడి నాలుగురోడ్ల సెంటరులో నిర్మిస్తున్న వాటర్ ఫౌంటేన్ ఇతర నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఏలూరు నగర సుందరీకరణలో భాగంగా చేపట్టిన పనులను యుద్ధప్రాతిపధికన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట నగరపాలక కమీషనరు ఎస్.వెంకటకృష్ణ ఉన్నారు.

స్వచ్ఛంద సేవలు అభినందనీయం కొట్టు విశాల్

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: ఆదర్శ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా రొక్కాల నాగ బుజ్జి చేస్తున్న సేవలు అభినందనీయమని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తనయుడు కొట్టు విశాల్ అన్నారు. మంగళవారం ఆదర్శ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ప్రెసిడెంట్ రొక్కాల నాగ బుజ్జి అధ్యక్షతన తాడేపల్లిగూడెంలో నూతన కార్యాలయాన్ని కొట్టు విశాల్ ప్రారంభించారు. కొట్టు విశాల్ మాట్లాడుతూ ఆదర్శ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా కులము , మతము బేధం లేకుండా అందరికీ మంచి చేయడం సంతోషంగా ఉందని అన్నారు. తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అన్నారు. ఐజేయు జాతీయ కార్యదర్శి డి.సోమ సుందర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా ప్రజలకు పలు సేవ కార్యక్రమాలు చేస్తూ , మరొ ప్రక్క ప్రజలకు సేవలు చేస్తున్న వారిని గుర్తించి వారికి అవార్డ్స్ ఇచ్చి సన్మానించడం అభినందనీయమని కొనియాడారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు, ఎంపీటీసీ పొట్ల ఏడుకొండలు , గజపతి ప్రసాద్ , అనిల్, గూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రంగ సురేష్ , జర్నలిస్టులు షేక్ ఖాదర్ , చిక్కాల రామకృష్ణ , ప్రసాద్ , ఆదర్శ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ కమిటీ సభ్యులు రొక్కాల ఆశీర్వాదం , మరియమ్మ , వెంకటేష్ , ఎం .రోజా , మోర్త రాజు , రాజ్ కుమార్ , పద్మ ప్రియ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పార్లమెంట్ అభ్యర్థిని కలిసిన ప్రముఖులు

నరసాపురం రూరల్, మేజర్న్యూస్ :వైస్సార్సీపీ నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థిగా నియమితులైన గూడూరి ఉమా బాలను భీమవరంలోని ఆమె కార్యాలయంలో నర్సాపురం ప్రాంత ప్రముఖులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసారు.

వీరిలో ప్రముఖ లేసు వ్యాపారి మాదాసు గోపాల కృష్ణ, వైస్సార్సీపీ పార్టీ ప్రెసిడెంట్ దొంగ మోహన్ రావు, రాష్ట్ర ఎస్సిసెల్ అధ్యక్షులు వంగళపూడి యెషయా తదితరులు ఉన్నారు.

మీడియాపై దాడులకు ఏపీడబ్ల్యూజేఎఫ్ నిరసన

జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్ : విధినిర్వాహణ లో భాగంగా ఎన్నికల సభలకు,రాజకీయ పార్టీల కార్యక్రమాలకు హాజరౌతున్న జర్నలిస్టులపై ఇటీవల దాడులు పెరిగిపోయాయని ఎపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల సిద్ధం వైసీపీ సభల్లో,టిడిపి రా.. కదలిరా కార్యక్రమంలో పాల్గొన్న మీడియా ప్రతినిధులపై దాడులు,దౌర్జన్యకాండలను నిరసిస్తూ మంగళవారం ఇక్కడ ఆర్డిఓ కార్యాలయంలోను,పోలీసు సర్కిల్ ఇన్స్ పెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మీడియా హౌస్ నాయకులు గొల్ల మండల శ్రీనివాసరావు, పి ఎన్వీ రామారావు విలేకరులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సిద్ధం సభలో ఆంధ్ర జ్యోతి స్టాఫ్ ఫోటో గ్రాఫర్ కృష్ణ పై దాడికి పురికొల్పిన వారినీ దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సిఐపి రాజేష్ కు,ఆర్డిఓ కార్యాలయంలో ఆఫీస్ ఇంచార్జికి విలేకరులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ప్రియదర్శిని కళాశాల అధినేత అలుగు ఆనంద శేఖర్, రాష్ట్ర కార్యదర్శి కె ఎస్ శంకర రావు,ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కలపాల శ్రీనివాసరావు, ఏపీ బి జె ఏ ప్రతినిధి అచ్యుత సూర్య, నారా లోకేష్,కిషోర్, కలపాల చందు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలి

పోలవరం,మేజర్న్యూస్: పోలవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేయాలని పోలవరం జేఏసీ ఆధ్వర్యంలో పోలవరం ఏటిగుట్ట సెంటర్లో భారీ బహిరంగ సభ వంటవార్పు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ముందుగా విద్యార్థులు మానవహారంగా ఏర్పడి పోలవరాన్ని ప్రత్యేక జిల్లా చేయాలని నినాదాలు చేశారు.ఈ సమావేశానికి స్వచ్ఛంద సంస్థలు,రాజకీయ పార్టీల నాయకులు,పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పోలవరం జిల్లాగా ఏర్పాటు చేయడం ద్వారా ప్రాజెక్టు ముంపు ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.పశ్చిమ ఏజెన్సీ గిరిజన మండలాలైన జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, వేలేరుపాడు, కుక్కునూరు, వి.ఆర్.పురం, చింతూరు, ఏటుపాక,కూనవరం తూర్పుగోదావరి జిల్లాలోని దేవీపట్నం, రంపచోడవరం, సీతానగరం, బూర్గంపాడు మండలాలకు రాకపోకలకు అనువుగా ఉంటుందని రంపచోడవరం ఏజెన్సీ నుండి 250 కిలోమీటర్లు దూరంలో జిల్లా కేంద్రం పాడేరు ఉండటంతో ఇక్కడ గిరిజన,ప్రజలు జిల్లా కేంద్రాలకు వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారని గుర్తు చేశారు.పోలవరం కేంద్రంగా పోలవరాన్ని జిల్లాగా ఏర్పాటు చేస్తే ఇటు రంపచోడవరం కి 65 కిలోమీటర్లు దూరంలోనూ అటు జీలుగుమిల్లి కి 70 కిలోమీటర్లు దూరంలోనూ ప్రజలకు అందుబాటులో ఉంటుంది. రంపచోడవరంలో 11 మండలాలు పోలవరంలో 7 మండలాలు మొత్తం 18 మండలాల గిరిజనులు, గిరిజనేతరుల ఆశయం ఆకాంక్ష అని పలువురు తెలిపారు.జేఏసీ చైర్మన్ నాళ్లం. గాంధీ మాట్లాడుతూ పోలవరం గిరిజన జిల్లా ఏర్పాటుకు అధికార ప్రతిపక్ష నాయకులు గతంలోనే స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తుచేశారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా గిరిజన జిల్లా ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేసిందన్నారు.అయితే దీనికి అనుగుణంగా చర్యలు మాత్రం శూన్యం అన్నారు.జిల్లా ఏర్పాటైతే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందడమే కాకుండా,పోలవరం ప్రాజక్టు నిర్వాసితులంతా ఒకేచోట ఉండడం వల్ల పరిహారం తదితర సమస్యల పరిష్కారం ప్రభుత్వానికి సులువుగా ఉంటుందని చెప్పారు.ఇప్పటికే రంపచోడవరం,పోలవరం నియోజకర్గాలలోని మండలాల్లో గిరిజనులను,గిరిజనేతరులను కలిసి పోలవరం ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను ప్రచారం చేశామన్నారు.పోలవరం ప్రాజెక్టు ముంపు నిర్వాసిత గ్రామాలు ఖాళీ చేసి పునరావాస గ్రామాలకు తరలి పోవడంతో వ్యాపారాలు లేక వ్యాపారస్తులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని తెలియజేశారు.ఉపాధిలేక గ్రామం వదలి పనుల కోసం వలసలు వెళ్లే పరిస్తుతులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఏలూరు తర్వాత అత్యున్నత కేంద్రంగా పోలవరం ఉందని, పోలవరంలోని అఖండ గోదావరి నది తీరాలలో వేంచేసియున్న పట్టిసీమ శివ క్షేత్రం,మహానందీశ్వర స్వామి ఆలయం ఇక్కడే ఉందన్నారు.స్వచ్ఛంద సంస్థలు,రాజకీయ పార్టీల నాయకులు, పార్టీలకతీతంగా పోలవరం జిల్లా సాధన సమితి అఖిలపక్ష జాయింట్ యాక్షన్ కమిటి మద్దతు లభించిందని జేఏసీ చైర్మన్ నాళం.గాంధీ అన్నారు.అన్ని మౌలిక అంశాలు అనుకూలంగా ఉన్నాయి కాబట్టి పోలవరం కేంద్రంగా రాష్ట్రంలో 26వ జిల్లాగాపోలవరం జిల్లాను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేదంటే, పోలవరంలో మరింత ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు నాయకులు, ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులతో పోలవరం జిల్లా ఏర్పడే వరకుఉద్యతంగా ఉద్యమిస్తామని జేఏసీ నాయకులు అన్నారు.ఈ భారీ బహిరంగ సభలో టిడిపి మాజీ ఎమ్మెల్యే మొడియం. శ్రీనివాసరావు,జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బాలరాజు,టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ బొరగం.శ్రీనివాసులు, ఆదివాసి సంక్షేమ గిరిజన అధ్యక్షులు కాకి.మధుబాబు, జడ్పిటిసిలు,సర్పంచులు,అఖిపక్ష నాయకులు బుగ్గా.మురళీకృష్ణ,జి.అనిల్ కుమార్,ముత్యాల.రాంబాబు, మంగిన.వెంకట రమణ(కొండ), సొబ్బన.మోహన్, కరిబండి.నాగరాజు, పి.ఎల్.ఎస్.కుమారి, మద్దు.నగేష్,ముళ్ళ. అంజిబాబు, పట్నాల.నారాయణరావు,తుమ్మరాడ.పోసిబాబు,కాశే.రామమోహన్, జల్లేపల్లి.రాజా ,తెలగంశెట్టి. రామప్రసాద్, మహమ్మద్. వల్లి, దొంతల.పోసి వర్మ,లంకా.సూర్యాఅప్పాజీ ప్రసాద్,అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

కలుషితహార ఘటనకు బాధ్యులపై చర్యలు

– రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ వడిత్య శంకర్ నాయక్

జీలుగుమిల్లి, మేజర్న్యూస్ : జీలుగుమిల్లి గిరిజన బాలుర వసతి గృహంలో కలుషిత ఆహారం ఘటనపై అధికారులతో విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామనిరాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ వసతి గృహ సిబ్బందిని హెచ్చరించారు. జీలుగుమిల్లి ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో సోమవారం కలుషిత ఆహారం కారణంగా అస్వస్థతకు గురైన విద్యార్థులను మంగళవారం అధికారులతో కలిసి ఆయన పరిశీలించి, ఘటనకు సంబందించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ గిరిజన వసతి గృహంలో ఎటువంటి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. జరిగిన ఘటనను పరిశీలించవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశించిన మీదట తాను జంగారెడ్డిగూడెంలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించామని, జీలుగుమిల్లిలో గిరిజన వసతి గృహంలో పరిస్థితులను పరిశీలించేందుకు వచ్చానన్నారు. జరిగిన ఘటనపై అధికారులతో విచారణ చేయిస్తామని, మానవ తప్పిదం కారణంగా జరిగినట్లు తేలితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వసతి గృహం ఆవరణ, ఆహార పదార్థాలు తయారు చేసే కిచెన్, వంట పరికరాలు, తాగునీరు వనరులు శుభ్రంగా ఉండాలన్నారు. ఆహార పదార్థాలు నాణ్యతను వసతి గృహం అధికారులు తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా సిబ్బంది పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, పునరావృతమైతే సంబంధిత సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

అస్వస్థతకు గురైన విద్యార్థులకు రెండవ రోజు వైద్య సేవలు -అధికారులు పరామర్శ

వసతి గృహాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ బి లావణ్య వేణి. జ్యుడీషియల్ విచారణ చేసిన జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ కిషోర్ కుమార్..రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వి శంకర్ నాయక్

జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ : గిరిజన ఆశ్రమ వసతి గృహంలో రెండు రోజులుగా వైద్య బృందం సేవలు కొనసాగుతున్నాయి. విద్యార్థులంతా ఆరోగ్యంగా ఉన్నారని మరో 8 మంది కి జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ బి లావణ్య వేణి తెలిపారు. మంగళవారం జీలుగుమిల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల వసతి గృహం విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే అయితే జీలుగుమిల్లి వైద్యాధికారి డాక్టర్ గాయత్రి తన సిబ్బందితో రెండు రోజులుగా వసతి గృహంలో క్యాంపు ఏర్పాటు చేసి వైద్య సేవలు చేస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి మాట్లాడుతూ అస్వస్థతకు గురైన విద్యార్థులతో మాట్లాడిన తర్వాత వారి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు గుర్తించమని అన్నారు. అనంతరం వసతి గృహం కిచెన్ లోకి వెళ్లి విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. వంట చేసిన వారి నుంచి పలు వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా అధికారులకు వర్కర్స్ కు పలు సూచనలు చేశారు. వసతి గృహానికి కూరగాయలు చికెన్ సప్లై చేసే వ్యక్తిపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యత ప్రమాణం కలిగిన భోజనం అందించకపోతే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

జూనియర్ సివిల్ జడ్జి విచారణ.. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ కిషోర్ కుమార్ హాస్టల్ విద్యార్థులను పరిశీలించారు. వారి నుండి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు తర్వాత వార్డెన్, హెచ్ఎం లను విచారణ చేశారు. చైల్డ్ రైట్ కమిషన్ సభ్యులు రాజేంద్రప్రసాద్ పరిశీలన.విద్యార్థులకువాంతులువిరోచనాలు అవ్వడానికి కారణాలు విద్యారులను, అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వి శంకర్ నాయక్ హాస్టల్లో సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు వారి పరిస్థితిని అడిగి తెలుసుకుని అనంతరం అధికారుల నుండి వివరాలు సేకరించారు.

విద్యార్థుల అస్వస్థతపై విచారణ చేసి నివేదిక అందించాలి

–మెరుగైన వైద్య చికిత్స అందించాలి : జెసి లావణ్య వేణి

జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్ : జీలుగుమిల్లి ఆశ్రమ పాఠశాల వసతి గృహం విద్యార్థుల అస్వస్థతపై విచారణ చేసి నివేదిక అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి అధికారులను ఆదేశించారు. జీలుగుమిల్లి ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో సోమవారం అస్వస్థతకు గురై జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను జాయింట్ కలెక్టర్ మంగళవారం అధికారులతో కలిసి పరామర్శించి,వారికి అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ లావణ్య వేణి మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులను ఆదేశించారు. జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో 8మంది విద్యార్థులకు చికిత్స అందిస్తున్నామని,వీరిలో ఇద్దరు విద్యార్థులకు గుండె,ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నారని వైద్యులు తెలిపారన్నారు. వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు సంబంధిత వ్యాధుల స్పెషలిస్ట్ లు కలిగిన ఆసుపత్రికి తరలించాలని వైద్యాధికారులను జేసీ ఆదేశించలామని, మిగిలి